

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 22 మార్చి 2025 పేజీలు 9


## ప్రగతి నగర్ 'ప్రగతి'కి ఎసరు..!

- నడిరోడ్డుపై పర్మిషన్ లేకుండా బోరు బావి
- అధికారులకు చెప్పినా పట్టని వైనం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆ కాలనీ పేరు ప్రగతి నగర్. పేరులో ఉన్న ప్రగతినీ కొంతమంది అవినీతిపరులు అడ్డుకున్న ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నడిరోడ్డుపై బోరుబావి తవ్వుతుండడంతో స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ, ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ, అవినీతిపరు లకు సపోర్ట్ చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం మన్సురాబాద్ డివిజన్లోని హయత్ నగర్ పరిధి ప్రగతి నగర్ లో చోటుచేసుకుంది.

**నడిరోడ్డుపై బోరు బావి తవ్వకం..** మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతంలో ప్రగతి నగర్ ఫేస్-2 రహదారిలో రోడ్డుపై గురువారం రాత్రి బోరు బావి తవ్వడం జరిగింది. ఉదయం నుంచే బోరు బండిని తీసుకురాగా, స్థానిక కాలనీ

మిగతా 2లో

### ఫికస్ గార్డెన్ అభివృద్ధికి

## సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 51 లో గల ఫికస్ గార్డెన్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి యుబిడీ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ జోనల్ కమిషనర్, యు బి డి అడిషనల్ కమీషనర్, హార్టికల్చర్, డిప్యూటీ కమీషనర్ లతో కలిసి గార్డెన్ మొత్తం కలియ తిరిగి అభివృాఎద్ధి, మౌలిక సదుపాయాలు, సుందరీకరణ పనులను పరిశీలించి గార్డెనింగ్ లో బాగా అనుభవం ఉన్న ఆర్కిటెక్ తో ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

### పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని

# ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు,పోలీసులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శుక్రవారం విజయనగర్కాలనీలోని సెయింట్ అన్నాస్ బాలికల ఉన్నత పాఠశాలలోగల పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ సరళిని ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరును అందుబాటులో ఉంచాలని,పరీక్ష కేంద్రం ముందు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మెయిన్ గేట్వద్ద విద్యార్థులను,బాలురలను,బాలికలను వేర్వేరుగా తనిఖీ చేసి, పరీక్ష కేంద్రంలోకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పెరుమల్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణమే లక్ష్యం

- పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ
- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు


శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్, బాపునగర్, నెహ్రూనగర్, గోపినగర్, శ్రీ మారుతీ నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 కాలనీలలో రూ. 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్తో కలిసి పీఏసీ చైర్మన్,

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శనివారం
22 మార్చి 2025

# పైసాబజార్, పిబిమనీ ప్రారంభంతో ఆర్థికాభివృద్ధి బలోపేతం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్థిక ఖాతాల ఏకీకృతంగా బ్యాంకు ఖాతాలు, మ్యూచువల్ ఫండ్లు, స్టాక్ పోర్ట్ఫోలియోలతో సహా అన్ని ఆర్థిక ఖాతాలను ఒకే డాష్బోర్డులో చూడగలిగే సౌకర్యం కలదని వ్యక్తిగతమైన, కార్యాచరణలో మార్గదర్శక సూచనలు: బాగా ఆర్థిక నిర్ణయాలు పోర్ట్ఫోలియో నిర్వహణ కోసం సులభతరమైన మార్గాలను అందించడంలో దోహదం చేస్తుందని రాధికా బినాని, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, పైసాబజార్ అన్నారు . టెక్నాలజీ ఆధారిత పెట్టుబడి సలహాలు: ఆధునిక అల్గోరిథమ్స్ డేటా విశ్లేషణ సాయంతో అనుకూలమైన పెట్టుబడి సూచనలను అందిస్తుంది. ఇండియాలో వినియోగదారుల క్రెడిట్ మార్కెట్లో ముందున్న పైసాబజార్, పి బి మనీ అనే వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ వేదికను ప్రారంభించినట్లు ప్రకటించింది. వినియోగదారులకు ఆర్థికంగా మెరుగుపరచడానికి సమగ్రమైన అవగాహనలు, సలహాలను అందించడమే ఈ ప్లాట్ఫారమ్ లక్ష్యమన్నారు పి బి మనీ వినియోగదారులకు సమగ్ర ఆర్థిక అనుభవాన్ని అందించడానికి పైసాబజార్ యొక్క పెద్ద విభిన్న వినియోగదారుల స్థావరంతో మరింత సంబంధాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టిందని, ఇది ఖాతాల సమీకరణ ఫ్రేమ్వర్క్ ద్వారా నిర్మించబడింది, ఇతర డేటా సమీకరణలను కలిగి ఉంది. ఇది వినియోగదారులకు బ్యాంకు ఖాతాలు, మ్యూచువల్ ఫండ్ పోర్ట్ఫోలియోలు, స్టాక్స్ వంటి మొదలగు ఆర్థిక సమాచారం ఒకే డాష్బోర్డులో చూడగలిగే సౌకర్యం అందిస్తుందన్నారు . రాబోయే రోజులలో ఇన్సూరెన్స్ కవరేజ్, జి ఎస్ టి ఫైలింగ్ల సమాచారం కూడా దీనిలో చేర్చబడనుంది. ఈ పరిశ్రమలోనే మొదటిసారిగా తీసుకొచ్చిన ఈ ఆవిష్కరణ, వినియోగదారులు తమ ఆదాయం-ఖర్చులను ట్రాక్ చేయడం, పెట్టుబడులను పర్యవేక్షించడం, ఇన్సూరెన్స్ కవరేజ్ను అంచనా వేయడం వంటి పనులను సులభతరం చేస్తుంది. దీంతో వారు అర్థవంతమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంది. టెక్నాలజీ ఆధారిత విధానంతో నిర్మించబడిన పి బి మనీ, వినియోగదారుల ఆర్థిక అవగాహన సంక్షేమాన్ని పెంపొందించడానికి ఋజువైన, సహజ అనుభవాన్ని అందిస్తుంది పైసాబజార్ పి బి మనీ ప్రారంభించింది: ఆర్థిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి సమగ్రమైన అవగాహనలను అందించడమే లక్ష్యం అని అన్నారు. రాధికా బినాని, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, పైసాబజార్ అన్నారు. కన్జ్యూమర్ క్రెడిట్ ప్లాట్ఫారమ్గా, గత దశాబ్దంలో మేము లక్షలాది మంది వినియోగదారులకు అవగాహన కలిగిన క్రెడిట్ నిర్ణయాలు తీసుకునేందుకు సహాయపడటంతో బలమైన వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించామన్నారు.

# గీతంకు ఎంబీఏకు ప్రతిష్టాత్మక ఎన్‌బీఏ అక్రిడిటేషన్, మూడేళ్లు.. 2028 వరకు మంజూరు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ శిఖలో మరో కలికితురాయి చేరింది. హైదరాబాద్ ప్రాంగణంలోని స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహిస్తున్న మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) కోర్సుకు ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్ బీఏ), న్యూఢిల్లీ మంజూరు చేసినట్టు విశ్వ విద్యాలయ వర్గాలు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించాయి. ఈ గుర్తింపు జూన్ 30,2028 వరకు మూడేళ్ల పాటు అమలు లో ఉంటుందని తెలిపారు. డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయ హోదాను 2007లో పొందిన తరువాత గీతం అందుకున్న మొదటి ఎన్ బీఏ అక్రిడిటేషన్ ఇదని, వర్సిటీ చరిత్రలో ఇదో మైలురాయిగా నిలిచిపోతుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఈ గుర్తింపు విద్యా నైపుణ్యం, బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యలో ఉన్నత ప్రమాణా ల పట్ల సంస్థ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు. హైదరాబాద్ ప్రాంగణంలోని ఎంబీఏ అధ్యాపకులు, అక్రిడిటేషన్ బృందాలను ఐక్యూఏసీ, అక్రిడిటేషన్ అండ్ ర్యాంకింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.రాజా ప్రభు, డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.మంజునాథాచారి హృదయ పూర్వకం గా అభినందించారని, వారి అవిశ్రాంతి కృషి, అంకితభావం ఈ గౌరవనీయమైన గుర్తింపును పొందడంలో కీలక పాత్ర పోషించినట్టు తెలియజేశారు. ఈ విజయం పట్ల గీతం ఉన్నత నాయకత్వం తమ హర్షాన్ని వెలిబుచ్చింది. విద్యా నైపుణ్యం, నిరంతర అభివృద్ధి పట్ల అచంచలమైన నిబద్ధతను ఈ గుర్తింపు వెల్లడిస్తోందని ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశే ఖరన్, అదనవు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా తదిత రులు అభిప్రాయపడి నట్టు వివరించారు. బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యలో ప్రముఖ సంస్థగా గీతం స్థానాన్ని ఈ గుర్తింపు పునరుద్ఘాటిస్తోందని, జ్ఞానం, నైపుణ్యాలు, ప్రపంచ దృక్పథాలతో కూడిన భవిష్యత్ వ్యాపార నాయకులను అభివృద్ధి చేయాలనే గీతం లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



**గీతంలో ఉత్సాహభరితంగా అంతర్జాతీయ సంతోష దినోత్సవం ...** అంతర్జాతీయ సంతోష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆనందాన్ని సృష్టించే (క్రాఫ్టింగ్ జాయ్) కార్యక్రమాన్ని గీతం విద్యార్థి విభాగం ఉడాన్ నిర్వహించింది. సృజనాత్మకత, చైతన్యం తో కూడిన ఉత్తేజకరమైన వేడుక కోసం విద్యార్థులను డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఒకచోట చేర్చింది. వేడుకలలో భాగంగా, ఫ్లాష్ డ్యాన్స్, బంకమట్టితో బొమ్మల తయారీతో పాటు పుస్తక పఠన కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వీయ వ్యక్తీకరణ, ఇతరులతో తమ అనుభవాలను పంచుకోవడంలో విద్యార్థులు మునిగిపోయారు. నిరాడంబరంగా నృత్యం చేయడం, సంక్లిష్టమైన బంకమట్టి నమూనాలను రూపొందించడం, సున్నితమైన కాగితపు పువ్వులను రూపొందించడం వంటి ప్రతి పని తమ సొంతం అనే భావనను, భావోద్వేగ అనుభూతిని పెంపొందించింది. ప్రశాంతమైన పుస్తకపఠన కార్యక్రమం, అందులో పాల్గొన్న వారిని ఉత్తేజితులను చేయడంతో పాటు స్ఫూర్తిదాయకంగా ఉంచింది.

# దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటే ముఖ సౌందర్యం ఎన్నో రెట్లు పెరుగుతుంది

## ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా... మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శరత్ బాబు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దంతాలు,చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటే ముఖ సౌందర్యం ఎన్నో రెట్లు పెరుగుతుందని ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా...మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శరత్ బాబు సూచించారు. ఈ సందర్భంగా ఆశ్రీ సొసైటీ అనాథ పిల్లలకు ఉచిత డెంటల్ చేక్ అప్స్ వారికీ అవసరమైన వైద్య సేవలను అందించారు. వారి సమక్షంలో కేక్ కట్ చేసి వారికీ గిఫ్ట్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కే ఏం రాధాకృష్ణ, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, అఖిల్ చంద్ర -ప్లేబాక్ సింగర్ పాల్గొన్నారు.అనంతరం ముఖ్య అతిధి రాధాకృష్ణ మాట్లాడుతూ,నోరు మంచిది అయితే ఊరు మంచిది అవుతుందటారు పెద్దలు. కానీ నోరు మంచిది అయితే మన ఆరోగ్యం కూడా మంచిది అవుతుందని అన్నారు. మాకు దేవుడు ఇచ్చిన వరం గాత్రం, మా నోటి దంతాలను ఎంత బాగా చూసుకుంటే మేము అంతగా స్వరాలను పలికించగలం అన్నారు. నోటి శుభ్రత బాగుంటే మన మాటల్లో కాన్ఫిడెంట్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. అనంతరం డాక్టర్ సి శరత్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారు నోటి పరిశుభ్రత, నోటి ఆరోగ్యం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం ఈ రోజును జరుపుకోవడం ప్రధాన ఉద్దేశ్యం. అలాగే, దీనికి సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు ఈ రోజును జరుపుకుంటారు. ప్రపంచ జనాభాలో, 90% మంది తమ జీవితకాలంలో నోటి వ్యాధులతో బాధపడుతుంటారు, వీటిలో చాలా వరకు నివారించదగినవి. కొందరికి దంతాలు, చిగుళ్లకు సంబంధించిన అనేక



సమస్యలు ఉన్నా పట్టించుకోరు. దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి నోటి పరిశుభ్రత కోసం ఇలా చేయండి: ★దంతాలను ఆరోగ్యంగా ఉంచడానికి రోజుకు రెండుసార్లు బ్రష్ చేయండి. దంతాలు ఆరోగ్యంగా లేకపోతే మీ చిగుళ్ళు కూడా వాచి రక్తం బయటకు వస్తుంది. ★ఏదైనా తిన్న తర్వాత నోటిని నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల పంటిలో చిక్కుకున్న ఆహారం బయటకు వస్తుంది. ★ మీరు మీ దంతాలు చిగుళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే ప్రతి ఆరు నెలలకు దంత పరీక్ష చేయించుకోవడం అవసరం.★ పిల్లలు చాక్లెట్లు,చిప్స్,తీపి పదార్థాలు ఎక్కువగా తినకూడదు. ఇవి పళ్లను పాడుచేస్తాయి. నోటి శుభ్రత బాగుంటే మన శరీరంలో ఇతర అవయవాలకు ఇన్ఫెక్షన్స్ సోకె ప్రమాదం చాలా తక్కువ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ శ్రీకాంత్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫికస్ గార్డెన్ అభివృద్ధికి

# సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

**మొదటి పేజి తరువాయి :**దుర్గం చెరువు పై భాగాన ఉన్న నేపథ్యంలో దుర్గం చెరువు వైపు నుండి కూడా ఫార్మేషన్ రోడ్డు కాంపౌండ్ వాల్ తో పాటు గేటు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ నెంబర్ 47 వైపు కూడా గేటు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గార్డెన్ లో లైటి ంగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి పార్కు అభివృద్ధి చేసిన తర్వాత నిర్వహణకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు గాని, వాకర్స్ అసోసియేషన్ కు బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కమీషనర్ యు బి డీ సుభద్ర దేవి, శానిటేషన్ అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, జూబ్లీ హిల్స్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి, హార్టికల్చర్ అధికారులు సునంద, చంద్రశేఖర్, ఈ ఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ 'ప్రగతి'కి ఎసరు..!

**మొదటి పేజి తరువాయి :**ప్రజలు ఇదే విషయము అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతకు స్పందించ కపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టని అధికా రులు.. ప్రభుత్వ ఆదాయానికి, కాలనీ రోడ్డుపై బోరు వేస్తూ నష్టం కలిగిస్తున్న వ్యక్తుల గురించి స్థానిక ప్రజలు ఎమ్మార్వో, ఆర్ ఐ దృష్టికి తీసుకువెళ్లారు. పర్మిషన్ లేకుండా బోరుబావి తవ్వుతున్నారని, అది కూడా రోడ్డుపై తవ్వుతు న్నారని వారికి చెప్పారు. అయినా అధికారులు పట్టనట్లుగా వ్యవహరి ంచారు. సాయంత్రం మరోసారి అధికారులకు ఫోన్ చేయగా వారు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో కాలనీ ప్రజలు నివ్వెర పోయారు. ప్రభుత్వ అధికారులు అయ్యుండి అవినీతి పరులకు సపోర్ట్ చేయడం ఏమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతా ,దికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణమే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**ఎమ్మెల్యే గాంధీ గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదాగౌడ్, రాంచందర్, రాజు, ఆంజనేయులు, గోవింద్ చారీ, గోపాల్ యాదవ్, నారాయణ, బసవయ్య, వార్డ్ మెంబర్ కవిత గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము, లక్ష్మణ్, సత్యనారాయణ, సుబ్బరెడ్డి, అరుణాచలం, రాజ్ కుమార్, సుధాకర్, పవన్, పద్మారావు, సుధాకర్ రెడ్డి, రవీందర్, రమణయ్య, చారీ, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నటరాజ్, నర్సింహా, కుటుంబరావు, అలీం, పవన్, దస్తగిర్, తుకారామ్, శశాంక్, ఎజాజ్, నాని, గఫర్, దానయ్య, శ్రీశైలం,సాయి, వెంకటేష్, రియాజ్, రజాక్, ఖాజా, ఎలియాస్, రవి, అబ్దుల్, మహిళా నాయకురాళ్లు తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తపాల బీమాను సద్వినియోగం చేసుకోండి

### – వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ భూమన్న

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 21)కుటుంబాలకు కొండంత అండను ఇచ్చే తపాల బీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి పోస్టల్ సూపరిండెంట్ భూమన్న కోరారు. శుక్రవారం ఆమనగల్లు బస్టాండ్ లో ఆయన ప్రమాద బీమా క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా 345 రూపాయలకు ఐదు లక్షలు, 565 రూపాయలకు 10 లక్షలు, 755 రూపాయలకు పదిహేను లక్షల వ్యక్తిగత భీమా కల్పిస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం భీమా చేసిన వారికి ఆయన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాంకు అకౌంట్ మేనేజర్లు రాజశేఖర్, మిర్జా మౌజం, సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పతంగి రాజ భూపాల్ గౌడ్‌కు సన్మానము


జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి.21):. మండల కేంద్రానికి చెందిన మాజీ జ్పెటీసీ. రాష్ట్ర చేనేత కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు, పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి రాష్ట్ర బి జే పి కార్యవర్గ సభ్యులు శుక్రవారము నాడు రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమకమైన పతాంగి రాజ భూపాల్ గౌడ్ ను మర్యదపూర్వకంగా కలసి చేనేతల గుర్తు నులుధరపు దండ తో, శాలువా కప్పి సన్మానము చేశారు. అనంతరము మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ బి జే పి రాష్ట్ర అధిష్టానం బి సి లకే ప్రాధాన్యము ఈ చిందని ఆయన అన్నారు. షాద్ నగర్ నియోజక వర్గ ము లో నీ అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆన్‌లైన్ గేమింగ్-సట్టా బెట్టింగ్ రాకెట్‌ను ఛేదించిన నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రహస్యంగా అంతర్జాతీయ ఆన్‌లైన్ గేమింగ్,సట్టా బెట్టింగ్ రాకెట్‌ను చేధించి, ఐదుగురు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి కొంత నగదుతోపాటు గేమింగ్ సట్టా,మట్కాకు సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కొమురం భీమ్ జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన సోనులే శ్రీకాంత్,గుర్లే హరీష్,గుర్లే సతీష్‌కుమార్,సోనులే తిరుపతి,ఆదే వినోద్‌లు ఒకే ప్రాంతానికి చెందివారు,స్నేహితులుకల్సి ఆన్‌లైన్ మోడ్‌ద్వారా బెట్టింగ్‌ను ప్రారంభించారు. వీరంతాకల్సి బాధితుల నమోదు ప్రక్రియను వారు గేమింగ్ సైట్‌లలో పర్యవేక్షిస్తుంటారు. ముఠా సభ్యులు బ్యాంకు ఖాతాలనుకూడ తెరుస్తారా,పేదలు,అమాయకుల పేర్లతో సీమ్ కార్డులను పొందుతారన్నారు. బాధితుడి వైపునుంచి డబ్బు బదిలీ చేయడానికి ఉపయోగించే ఖాతాలలను నిందితులు నియంత్రించేవారని డి.సి.పి. తెలిపారు. ప్రారంభంలో నిందితులు బాధితులకు నామమాత్రపు లాభాలను అందించి, వారిని తమ వైపున ఆకర్షించేవిధగా తగిన జిమ్మిక్కులు చేయడమేగాక, వెబ్‌సైట్‌లో గేమింగ్‌లనుకూడ తారుమారు చేసి,బాధితులను నిండా మోసగించేవారన్నారు. వృత్తిరీత్యా వీరు వడ్రంగులని,వీరు చదివింది కేవలం ఇంటర్మీడియేట్‌వరకేనని,వీరు ప్రారంభంలో సట్టా,మట్కా (శ్రీదేవి,కళ్యాణి,మిలన్),ఆన్‌లైన్ గేమింగ్‌లపై పందెంవేసే అలవాటు ఉండేదని,వీరికి బెట్టింగ్‌మీద మంచి అవగాహన ఉండడంతో, వీరంతాకల్సి ఆన్‌లైన్ గేమింగ్,సట్టా, మట్కా బెట్టింగ్‌ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చనే ఉద్దేశ్యంతో,అమీర్‌పేట్ ఎల్లారెడ్డిగూడలోని శ్రీదివ్య ఎన్‌క్లేవ్‌లో మూడు నెలల క్రితం ప్రత్యేకంగా నెలకు రూ.25వేల చొప్పున ఫ్లాట్‌ను తీసుకుని, ఇక్కడినుంచే ఆన్‌లైన్ గేమింగ్,సట్టా బెట్టింగ్‌ను నిర్వహించేవారన్నారు. వీరంతాకల్సి వాట్సాప్,ఫేస్‌బుక్‌ను సృష్టించి,త్రికాల్ మట్కా ః జటజుర్ఖ్బు జ్బు5478 పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ యూ ట్యూబ్ ఛానల్‌ను కూడ సృష్టించి,ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అంతర్జాతీయ గేమింగ్,ఇతర బెట్టింగ్‌లపై పందెంవేసే అలవాటు ఉన్నవారు అమాయక ఫంటర్లను వారు ట్రాప చేసేవారని,ప్రిడిక్షన్ బెట్టింగ్ నెంబర్లకోసం రిజిస్ట్రేషన మొత్తంగా ప్రతి ఫంటర్‌నుంచి రూ.1000లు వసూలు చేసేవారన్నారు. నిందితులు నకిలీ వీడియోలను తయారుచేసి,తక్కువ పెట్టుబడితో భారీ బెట్టింగ్ మొత్తాన్ని గెలుచుకున్నట్లు వీడియోను సృష్టించి,బెట్టింగ్ సైట్‌ను ఆపై నకిలీ వీడియోను బాధితుడికి షేర్ చేసేవారని,దీనిద్వారా అమాయక ఫంటర్లనుకూడ వీరు మోసం చేసేవారని,ఆన్‌లైన్ అంతర్జాతీయ గేమింగ్ వాటిలో బెట్టింగ్‌లో అధిక మొత్తాన్ని పెట్టుబడి పెట్టమని వారిని ప్రొత్సహించేవారని డి.సి.పి. తెలిపారు. ఈ అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్,సట్టా,మట్కా గేమింగ్‌కు సంబంధించిన సమాచారం తమ పోలీసులకు విశ్వాసనీయంగా లభించడంతో, మధురానగర్ పోలీసులతోకల్సి తమ పోలీసులు ఫ్లాట్‌మీద దాడిచేసి,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి మూడు మాక్ పుస్తకాలు,ఒక ట్యాబ్,రెండు కలర్ ప్రింటర్లు, సట్టా మట్కా బెట్టింగ్ ప్రింటింగ్ కరపత్రాలు,బెట్టింగ్ చార్టులు,18 సెల్ ఫోన్లు,రూ.1,55,000ల నగదు,బ్యాంక్ ఖాతా బెట్టింగ్ రూ.2,13,697లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ సెంట్రల్ జోన్ ఇన్స్‌పెక్టర్,ఎస్.ఐ.లు,టాస్క్‌ఫోర్స్ సిబ్బందితోపాటు మధురనగర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బి.ఎం.ఎస్ శంకర్ అన్న సేవలు మరువలేనివి : రాజేందర్ యాదవ్




కాప్రా:(మేజర్ న్యూస్) బి ఎం ఎస్ జీహెచ్ ఎంసీ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు దివంగత నేత శంకరన్న కార్మిక లోకానికి చేసిన సేవలు చిరస్మనీయమని బిఎంఎస్ యునియాన్ సీనియర్ నాయకుడు రిటైర్ ఏసీపీ బత్తుల రాజేందర్ యాదవ్ అన్నారు.శుక్రవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో యూనియన్ సీనియర్ నాయకులు రవి,గంగాధర్ అధ్యక్షతన లో సంతాప సభ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదారాబాద్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప నాయకుడు శంకరన్న అని ఆయన సేవలను కొనియాడారు.కులాలకు,మతాలకు అతీతంగా పనిచేస్తూ కార్మికుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన కార్మిక నాయకుడు దివంగత నాయకుడు శంకరన్న అని అన్నారు.నేటికీ కార్మిక లోకం శంకరన్న లేరనే వార్తను జీర్ణించుకొలేక పోతున్నారని వాపోయారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఎం ఎస్ నాయకులు,యాదగిరి, రాజు,వెంకటేష్,గిరిధర్,రాజు,రామకృాఎష్ణ కాప్రా సర్కిల్ అధికారులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై నివాళులు అర్పించారు

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడిగా ఉంది

- విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ
- బీఆర్ఎస్వీ నాయకుడు వి. అశ్వంత్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : విద్యావ్య వస్థను బలోపేతం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తోందని బీఆర్ఎస్వీ నాయకుడు వి. అశ్వంత్ కుమార్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ విద్యా రంగానికి 7.5శాతం నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గు చేటన్నారు. గత బడ్జెట్ 2024 -25లో విద్యా రంగానికి రూ.21389 వేల కోట్లకు కేటాయిస్తే ఈ 2025-26 , 23,108 కోట్లు కేటాయించిందన్నారు. దేశంలోని రాజస్థాన్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు విద్యపై 20శాతం పైగా ఖర్చు పెడుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు 7 శాతం దాటలేకపోతుందని ఆయన విమర్శించారు. గత ఎన్నికల సమయంలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని ప్రగల్బాలు పల్కి, పోయినా బడ్జెట్లో, ఈ బడ్జెట్ లో కూడా నిరాశనే మిగిల్చిందన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది అన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7.3శాతం నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని తెలిపారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90శాతం మంది విద్యార్థులు బీసీ ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్వీ విదా విభాగం ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు.

## వేసవికాలం దృష్ట్యా డివిజన్‌లో నీటి సమస్యను పరిష్కరించాలి

- హెచ్ఎండబ్ల్యూ అండ్ ఎస్ బి అధికారులను డిమాండ్ చేసిన జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





హయత్ నగర్, మేజర్ న్యూస్: వేసవికాలం దృాఎష్ట్యా డివిజన్లో నీటి సమస్యను పరిష్కరించాలనీ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హెచ్ఎండబ్ల్యూ అండ్ ఎస్ బి అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ ప్రెస్ కాలనీ వాసులు నీటి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీలోని పవర్ బోర్ వెంటనే రిపేర్ చేయించాలని కాలనీ వాసులు కార్పొరేటర్ ను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో లో ప్రెషర్ మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ముందస్తు ప్రణాళికలు చేపట్టి వేసవికాలం దృాఎష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకొని నీటి సమస్యను పరిష్కరించాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి అధికారులను కోరారు. డివిజన్లో ఉన్న స్లమ్స్ లల్లో పాడైపోయిన పవర్ బోర్లను వెంటనే రిపేర్ చేయించి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నరసింహ, రాజు, రమేష్, భవాని, నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆర్‌కెహెచ్ కాలనీ సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ సునీతయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె హెచ్ కాలనీ రోడ్ నెంబర్ -09 లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... రెండు సంవత్సరాల క్రితం తవ్వి వదిలేసిన రోడ్డును తిరిగి ప్రారంభించ డమే కాకుండా, ఈ రోడ్డు పనులు పూర్తి చేసి న కార్పొరేటర్ కి కృాఎతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పోశెట్టి,రాధా బాయి, సుదర్శన్, ప్రసాద్ చౌదరి, సాయి బాబా, దేవేందర్ జీ, శాంతారామ్, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేఎంసీ నాయకులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులుగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో బీజేపీ మరింత బలోపేతం కావడం ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నాయకులు, కార్యక ర్తలు అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పంతంగి రాజ్ భూపాల్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు బీజేపీని చూస్తున్నారన్నారు.

## బి.సి. విద్యార్థుల ఫ్రెష్ అండ్ రెన్యూవల్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను మార్చి,24 తేదిలోగా సమర్పించాలి : జి. ఆశన్న



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే అన్ని ప్రభుత్వ,ప్రైవేట్,యూనివర్సిటీ,ఇంజనీరింగ్,నర్సింగ్ ,ఇతర కాలేజీలకు సంబంధించిన యాజమాన్యాలు తమ తమ కాలేజీ విద్యార్థులకు సంబంధించిన ఫ్రెష్ అండ్ రెన్యూవ్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను (హార్డ్ కాపీలు)2017-18నుంచి 2024-2025వరకు ఉన్నటువంటి పెండింగ్ అప్లికేషన్లు (హార్డ్ కాపీస్)లను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి,హైదరాబాద్‌లో సమర్పించవల్సిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. ట్యూషన్ ఫీజుకు సంబంధించి చాలా అప్లికేషన్లు “నో ఫీజ్” అని ఈ పాస్ వెబ్‌సైట్‌లో చూపించడం జరుగుతుందని, కాలేజీ యాజమాన్యాలవారు సదరు సంబంధిత డిపార్టుమెంట్ సోషల్ వెల్ఫేర్‌నుగాని, పి.ఎం.యు. సెంటర్‌నుగాని సంప్రదించాలన్నారు. “ఫీ స్ట్రక్చర్”ను ఈ -పాస్‌లో అప్‌డేట్ చేయించుకోవల్సిందిగా ఆయన తెలిపారు. ఈ విధంగా చేసుకోననిచో అట్టి కాలేజీలకు స్కాలర్‌షిప్,ట్యూషన్ ఫీజు రాకపోయినచో దానికి పూర్తి బాధ్యత సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్స్,యాజమాన్యం తగిన బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇంకను వారిపై శాఖపరమైన చర్యలకోసం సంబంధిత పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం

## శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే నిజమైన సమానత్వం న్యాయం సాధించబడతాయి అని శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపు ఇందిరా ఫెలోషిప్ కన్వీనర్ విజయలక్ష్మి, రమణి రెడ్డి ఆధ్వర్యంలో బేగంపేట్ లోని తాతచారి నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బూట్ క్యాంప్ గొప్ప విజయాన్ని సాధించింది. బూట్ క్యాంపు కి ముఖ్య అతిధిగా విచ్చేసిన సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం, జాతీయ పరిశోధనా అధిపతి హానికా రేషే ఏఐసీసీ, మేడ్చెల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరయ్యారు. శ్రీరంగం ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు ఇందు శ్రీరంగం మాట్లాడుతూ మహిళలను శక్తివంతం చేయడం మహిళలకు నిజమైన నాయకత్వం అనే తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. సమాన హక్కులు యాజమాన్యం అనే ఆలోచన ఆధారంగా మహిళా కేంద్రీకృత రాజకీయాలను బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి మహిళా రాజకీయ నాయకులను సృష్టించడం శక్తి అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడంలో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయమైన ప్రభావవంతమైన అనుభవంగా మార్చింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షులురాళ్లు కృష్ణవేణి, రాధ, రజిత, జోజమ్మ, చంద్రకళ, జ్యోతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నాం

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ సీసీ రోడ్లకు శంకుస్థాపనలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతి డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ కాలనీ,నల్లగండ్ల ఎస్సి బస్తి,టీఎన్జీవోస్ కాలనీ,నానక్ రామ్ గుడా,మంగళ బస్తి,ఎస్సి బస్తి,కట్టెల బస్తి,రాయదుర్గం, టెలికాంనగర్ కాలనీ లలో రూ.3 కోట్ల 58 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం



చందానగర్,మేజర్ న్యూస్ : ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రపంచ జల దినోత్సవ అవగాహన ముద్రించిన గోడ పత్రిక హైదరాబాద్ మహానగర జలమండలి డివిజన్ నెంబర్ 15 జనరల్ మేనేజర్ ఎం. బ్రిజేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ జీవకోటి మనుగడకు గాలి తర్వాత జలమే అత్యవసరమైన ప్రకృతి వనరు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ జీవకోటి మనుగడకు గాలి తర్వాత జలమే అత్యవసరమైన ప్రకృతి వనరు అని అన్నారు. వర్షపు నీటిని చుక్కా చుక్కా ఒడిసి పట్టుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి. వృథా చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు నరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి,ఫ్రండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీహరిబాబు, కౌండిన్య శ్రీ, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, పాలెం శ్రీను, జనార్ధన్, బాలరాజు, సుధాకర్, యూసుఫ్, రామారావు, శివరామిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# 'సీఎంఆర్ఎఫ్' ను పేదలు సద్వినియోగం చేసుకోవాలి : మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు 'సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంతరావు సూచించారు. మల్కాజిగిరి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వీరిలో మల్కాజిగిరికి చెందిన రవీందర్ కు రూ.20,000, గౌతంనగర్ కు చెందిన భాగ్యలక్ష్మికి రూ 60,000, ఎస్ కె బాషాకు రూ. 42,000 మంజూరైనాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మెరుగైన వైద్య చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మోహన్ రాజ్, సంతోష్ ముదిరాజ్, పిట్టల నాగరాజు, సానాది శంకర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు



# ఉచితంగా మహిళలకు ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం, సాలార్ జంగ్ మ్యూజియం , కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, మరియు సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యములో ఉచితంగా మహిళలకు ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నామని అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ వెల్లడించారు. మహిళలు ఫోటోగ్రఫీ నేర్చుకొని, ఉపాధికోసం వృత్తిగా స్వీకరించడానికి ఉత్సాహంగా ఉన్నట్లయితే, వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించే ఈ ఆరు నెలల (ఆఫ్ లైన్ ) ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు లో ప్రవేశానికి ఫోటోగ్రఫీ అభిరుచి గలవారు లేదా వృత్తిగా స్వీకరించేవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ హిమాయత్ నగర్ సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ లో గురువారం మహిళలకు ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు వాల్ పోస్టర్ ను అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ల తో కలిసి భాష , సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ.. మహిళలు ఫోటోగ్రఫీ నేర్చుకోవడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్లయితే, వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. ప్రాథమిక ఫోటోగ్రఫీ తోపాటు వెడ్డింగ్, ఇండస్ట్రియల్, ఫాషన్, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, అధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్ లలో కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్స్ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ మరియు గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్గా ఎదిగి, వృత్తిగా స్వీకరించేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గత నాల్గుగు బ్యాచ్ లలో దాదాపు 1200 మంది కి పైగా యువత విజయవంతంగా ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ బ్యాచ్ ప్రత్యేకించి మహిళలకు ఉచితంగా ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు శిక్షణ తరగతులు ఏప్రిల్ 25 నుండి ప్రారంభమౌతాయని, ఆసక్తి కల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో ( 8008021075 - 7095692175 ) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని,ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకునే వారు ఇక్కడ ఇచ్చిన లింక్ ద్వారా చేసుకోవచ్చునున్ https://sapindia.org/diploma-course/ఆఖరు తేదీ 20 , 2025 అని ఎం.సి.శేఖర్ వెల్లడించారు.

## సర్వే ల్యాండ్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రసన్నలక్ష్మి-ఉమామహేశ్వర్‌రావులకు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నారాయణగూడలోని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రసన్నలక్ష్మి,ఉమామహేశ్వర్‌రావులకు ఇటీవలే జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి లభించడంపట్ల శుక్రవారం జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి వి. శ్రీరాం,టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్‌లు,సర్వే సిబ్బందికల్సి వారిద్దరిని శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## కొండాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బ్లాక్, అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, కావూరి హిల్స్ కాలనీలలో రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యతలో రాజీపడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం రాజ బాబు, జెజిఎం షాహిన్, ఎచ్ ఆర్ కార్తీక్ తో జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో యూనియన్ లీడర్, ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ లీడర్స్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం యూనియన్ లీడర్స్ కార్మికులతో కలిసి ఎచ్ఎంటి కంపెనీని పర్యవేక్షించి.. కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్స్, కార్మికులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి, కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కారించడానికి హామీ ఇచ్చారని అన్నారు. రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడ చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్, రతన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీ నరసింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెలను పంపిణి చేసిన కార్పొరేటర్ శ్రవణ్

### వేసవికాలంలో మూగజీవాలకు నీటిని అందించటం అందరి బాధ్యత : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవికాలంలో మూగజీవాలకు నీటిని, ఆహారాన్ని అంద చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరవపల్లి శ్రవణ్ అన్నారు.శుక్రవారం ఆయన, జిహె చ్ఎంసీ ఆధ్వర్యంలో అందచేసిన సిమెంట్ నీటి తట్టెలను అధికారులతో కలిసి శివపురి కాలనీలో స్థానికులకు పంపిణి చేశారు. అనం తరం కార్పొరేటర్ మాట్లాడుతూ...రోజు రోజు కు పెరుగుతున్న ఎండలకు దాహర్తి తట్టుకో లేక మూగజీవులు మృా ఎత్యువాతన పడు తుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాన వులమైన మనమే ఎండవేడిమిని తట్టు కోలే క, ఇంటి పట్టున ఉంటూ, చల్లటి నీరు తాగు తుంటూ సేద తీరుతామన్నారు. మూగ జీవు లైన కుక్కలు, ఆవులు, పక్షులు తదితర జీవు లకు ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బంది పడుతుంటాయని, ఈ సమస్యలను దృా ఎష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముంగి ట నీటి తొట్టెలను ఏర్పాటు చేసి, అందులో నీరు పోసి ఉంచి, మూగ జీవాలకు నీటిని అందించాలని పిలువునిచ్చారు.అదే విధంగా పక్షుల కోసం ఇళ్ళల్లో బాల్కనీ, డాబాల మీద నీటి తొట్టెలతో పాటుగా, అవి తినే ఆహారం (గింజలు) ఏర్పాటు చేస్తే ఈ ఎండాకాలం వాటిని మనం కాపాడిన వారమవుతామని చెప్పారు. మానవుడిగా ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని తూ.చ తప్పకుండా ప్రతి ఒక్క రూ తమకు తోచిన రీతిలో నీటి తొట్టెలు , ఆహారం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తమ ఇంటి



పరిసరాల్లో గత కొన్నేళ్లుగా నీటి తొట్టెలను ఏర్పాటు చేసి నీటిని అందచేస్తున్నామని మల్కాజిగిరి ప్రజలు అందరూ ఈ వేసవికాలంలో ఈ సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలువునిచ్చారు. జీహె చ్ఎంసీ హై లెవెల్ కమిటీలో రెండేళ్ల క్రితం ఈ సిఫార్సు లు చేశామని,అప్పటి నుండి ప్రతి వేసవిలోఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎంసీ వెటర్నరీ డాక్టర్ మారుతి,గౌతమ్, మూర్తి, వేణుగోపాల్ యాదవ్, నాని, రమేష్, బాబురావు, శ్రీనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

## సంకీర్ణ ప్రభుత్వాలను నడిపిన ధీశాలి వాజ్ పాయి

- వాజ్ పాయి సేవలను ప్రజలలోకి తీసుకెళ్లాలి
- బీజేపీ నేతలు దీపక్ రెడ్డి, గౌతమ్ రావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సంకీర్ణ ప్రభుత్వాలను సమర్ధవంతంగా నడిపించిన మహనీయుడు అటల్ బీహార్ వాజ్ పాయి అని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి మరియు మాజీ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన అటల్ జీ శత జయంతి ఉత్సవాలకు సంబంధించి జరిగిన సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి మాట్లాడుతూ .. వాజ్ పాయి దేశ ప్రధానమంత్రిగా విశిష్టమైన సేవలను అందించారని ఆయన కొనియాడారు. మాజీ అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ.. వాజ్ పాయి దేశం కోసం చేసిన సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. దేశం ఇవాళ అభివృద్ధి పథంలో నడవడం వెనక వాజ్ పాయి కృా షి మరువలేనిదని కొనియాడారు. ఈ సమావేశంలో కృాఎష్ణ గౌడ్, సందీప్ సాయి, బంగారు ప్రశాంత్, రాహుల్ చంద్ర, నంద కిషోర్, శ్రవణ్ కుమార్, రాఘవ రెడ్డి , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ , ప్రవీణ్ పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో... చిరుమర్తి రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సూర్యాపేట లో జరిగిన బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాశన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఉద్దేశించి నోటికీ వచ్చినట్లు బూతులు మాట్లాడిన కిషోర్ వెంటనే ముఖ్యమంత్రికి బేశరథగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు డిమాండ్ చేసారు. ఇంకా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న అహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. తుంగతుర్తి లో నిన్ను బొంద పెట్టిన ఇంకా సిగ్గులేదని ఎద్దేవ చేశారు. మీ బలువు వల్లనే మీ పార్టీ నీ ప్రజలు చిదరించుకున్నారని అన్నారు. ఇంకోసారి మా ముఖ్యమంత్రి పైన పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని, నాలుక చీరెస్తాం అని హెచ్చరించారు. మీ నాయకులకు మీకు పిచ్చి లేచి ఎం మాట్లాడుతున్నారో అర్థం అవ్వటం లేదు అని వెంటనే పిచ్చి ఆసుపత్రి లో చేరాలని అన్నారు.

## కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 3 కాలనీలో నిత్యం కరెంట్ ట్రిప్ అవుతున్నదని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఎలక్ట్రికల్ ఏఈ ని సమస్యను పరిష్కరించాల్సిందిగా హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆదేశించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కాలనీ వారు విద్యుత్తు ఉత్పాదన హెచ్చు తగ్గులు వలన ప్రతి రోజు విద్యుత్తు అంతరాయం నిత్యం కలుగుతున్నదని తెలిపారని అన్నారు. అదేవిధంగా ఇంట్లోని ఎలక్ట్రికల్ సామానులు కాలిపోతున్నాయని నా దగ్గరకు వచ్చి విజ్ఞప్తి మేరకు, తక్షణమే ఎలక్ట్రికల్ ఏఈ ని పిలిచి కాలనీ లో పర్యటించి ఎక్కడ సమస్య ఉన్నదో తెలుసుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయమని చెప్పి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భాగ్య నగర్ ఎలక్ట్రికల్ సెక్షన్ ఏ ఈ దయానంద్ , లైన్ మెన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్‌కు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో ప్రశంసా పత్రం

- యువత భవిష్యత్తును రిక్షించడం అందరి బాధ్యత
- లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ శశాంక్ పాలోజు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమాదక ద్రవ్యాల నియంత్రణలో అవగాహన పెంచేందుకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వనస్థలిపురం వైదేహినగర్‌లోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ శశాంక్ పాలోజు కు ప్రశంసా పత్రం ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో యాంటి నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య (ఐ.పి.ఎస్ ) సీతారాం (ఎస్.పి ) ఇతర ఉన్నతాధికారులు పొల్గొని మాదక ద్రవ్యాల ప్రభావం, వాటి నియంత్రణలో విద్యా సంస్థల పాత్ర వంటి కీలక అంశాలపై చర్చించడంతో పాటు విధ్యార్థులకు సరైన దిశా నిర్దేశం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును రక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విధ్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన పెంచేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యాసంస్థలు మాదకద్రవాయల వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలి అనే సంకల్పాన్ని కొత్తగా ప్రేరేపించారు.



చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్,డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో లక్ష్మీ నగర్ కాలనీవాసులు,ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కా|ప్రా: (మేజర్ న్యూస్)

# ప్రభుత్వ విద్యాలయాలు, దవాఖానాల సందర్శన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23 నుండి రాజ్యాంగ నిర్మాత బి.అర్.అంబేద్కర్ జన్మదినం ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర వ్యాపితం గా ప్రభుత్వ విద్యాలయాలు, దవాఖానాల సందర్శన చేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. రాష్ట్రం లో విద్య కోసం బడ్జెట్ లో 7.5% మాత్రమే కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం , తమ మేనిఫెస్టో లో చెప్పినట్లు గా 15% కు పెంచాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా నగరం లో, హిమాయత్ నగర్, రామ్ నగర్ , చంపాపేట, సాయిబ్ నగర్, బి.యెన్.రెడ్డి నగర్, రమంత పుర్ లోని వివిధ ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యాలయాలను సందర్శించినట్లు తెలిపారు. క్లాసురూములు టేచర్లు వున్నా, దాదావు అన్ని స్కూల్స్ లో మంచి నీరు, పారిశుద్ధ కార్మికులు, అటెండర్లు, స్పోర్ట్స్ వసతులు సరిగా లేవన్నారు. దాదావు అన్ని స్కూల్స్ ప్రైవేటు డొనర్ ల సహాయం తో నడుస్తున్నట్లుగా తెలిసిందన్నారు. మిడ్ డే మీల్స్ వల్ల కాస్త ప్రయోజనం వున్నా ,బాల బాలికలకు ఇంకా బల వర్ధకమైన ఆహారం అందే ఏర్పాట్లు చేయాలి కోరారు. స్కూల్ యునిఫారం లు ఇస్తున్నా... కాళ్ళకు చెప్పులు లేకుండా ఏంతో మంది బాల బాలికలను చూస్తె బాధ వేస్తుందనీ చెప్పారు.నగరం లోనే ఇటువంటి పరిస్థితి వుంటే జిల్లాలలో, గ్రామాలలో ఎలా ఉన్నాయో ఊహించు కోవచ్చునని అన్నారు. సందర్శన అనంతరం ఏప్రిల్ 15 న ఆయా జిల్లాల కలక్టర్ లకు మెమొరాండం లు సమర్పించడం జరుగుతుందాని అన్నారు.ఏప్రిల్ 17 న ధర్నా చౌక్ వద్ద, రాష్ట్రం లో విద్య వైద్య రంగాలలో బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టో లో పొందు పరచిన విధంగా 15% పెంచాలని మహా ధర్నా నిర్వహించనున్నట్లు వివరించారు. వారం రోజుల పాటు జరిగిన స్కూల్స్ సంఘర్షణ లో డాక్టర్ దిడ్డి సుధాకర్ కన్వీనర్ ఆప్ తెలంగాణా, యువజన నాయకులు విజయ్ మల్లంగి, మహిళా నాయకురాలు శ్ సుధారాణి,జావీద్ షరీఫ్,దొరపల్లి సతీష్ కుమార్,రాకేశ్ రెడ్డి, బాబులాల్ పవార్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసన సభ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

జవహర్ నగర్, మేజర్న్యూస్ః ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ జవహర్నగర్ కన్వీనర్ కొమ్ము ఆనంద్ ఆధ్వర్యంలో దలిత భవన్ వద్ద సంబురాలు జరుపుకున్నారు. మహనీయుల విగ్రహల ముందు వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాప్ర మండల ఇంచార్జి వడ్డేపల్లి శివకుమార్మాదిగ, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్మాదిగ, గండి నర్శయ్యమాదిగ, మండల అధ్యక్షులు కొత్త నరేష్మాదిగ, మాజీ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్, బూడిద వెంకటేష్లు మాట్లాడుతూ...30 ఏళ్ల కల సాకారమయిందన్నారు. మంద కృష్ణ మాదిగ 1994లో ఎమ్మార్పీఎస్ను స్థాపించి అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. విద్యా, ఉద్యోగాలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కాలని అందుకోసం అనేక పాదయాత్రలు, పోరాటాలు చేస్తూ మాదిగలను చైతన్యంపరిచారని, 30 ఏళ్ల కలను సాదించిన ఘనత మందకృష్ణమాదిగకే దక్కుతుందన్నారు. అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సీఎం రేవంత్రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నగునూరి ప్రభాకర్, మాట్ల శ్రీను, చెన్నాపూర్ యాదయ్య, కొంగర విక్రం, నగునూరి యాద య్య, మొగిలిపాక పర్శరాములు, కొంపల్లి వెంకటనర్శయ్య,మహంకాలి భిక్షపతి, రమేష్, దర్శనం యాదగిరి, రామగిరి విజయశంకర్, వీరాంజనేయులు, ఐలయ్య, కొమురయ్య, లక్ష్మయ్య, సాయిలు, మల్లేష్, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ వాసులతో కలిసి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ను కలిసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిన్ పరిధిలోని సాహెబ్నగర్ కలాన్ 201/1 సర్వే నెంబర్లో రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం జరిగింది కానీ అందులో భాగంగా శ్రీ రాంనగర్ కాలనీకి ఎన్.ఓ.సి సర్టిఫికెట్ రాకపోవడంతో కాలనీ వాసులు స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబందించి సంబందిత కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కార్పోరేటర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డా. శ్రీనివాస్రెడ్డిని కలిసి కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా యధావిధిగా రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఎన్.ఓ.సి జారీ చేయాలని కోరారు. స్పందించిన ఎఫ్.ఆర్.ఓ అతి త్వరలోనే శ్రీరామ్ కాలనీలో రిజిస్ట్రేషన్ల ఇబ్బందులు కలగకుండా ఎన్.ఓ.సి జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పోరేటర్ తెలిపారు. ఈ ఆకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్రెడ్డి, బిఎన్రెడ్డినగర్ దేవీ పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్రెడ్డి, కాలనీ సభ్యులు రవీందర్రెడ్డి, రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఎర్త్ హవర్ను పాటించి గ్లోబల్ వార్మింగ్ నుండి బయటపడాలి

### • మక్తాల జలంధర్ గౌడ్ • ఎర్త్ హవర్పై అవగాహన




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ప్రతి ఒక్కరు ఎర్త్ హవర్ ను పాటించి గ్లోబల్ వార్మింగ్ నుండి బయటపడాలని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మక్తాల జలంధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మక్తాల ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 8.30 నిమిషాల నుండి 9.30 నిమిషాల వరకు గంట సేపు ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ దీపాలు ఆర్పివేసి జరుపుకోనున్న ఎర్త్ హవర్ పై సికింద్రాబాద్ సోమ సుందరం వీధి, కళాసిగూడ మహంకాళి స్ట్రీట్ తదితర ప్రాంతాలలో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జలంధర్ గౌడ్ మాట్లాడుతూ.... భూమాతకు తన... పర అనే బేధ భావాలు ఉండవని, అలాంటి భూమాతను చల్లగా ఉండేలా మనం చూసుకోవాలని అన్నారు. షాపులు కానీ ఇళ్లు కానీ ప్రతి నిర్మాణం వద్ద మొక్కలను పెంచేలా చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి చెయ్యాలనారు. శనివారం రాత్రి 8.30 నిమిషాల నుండి 9.30 నిమిషాల వరకు విశ్వకర్మ సంఘం నుండి జనరల్ బజార్ అంజలి థియేటర్ వరకు ర్యాలీ నిర్వహిం చనున్నట్లు, భూమాత కోసం ఆలోచించే వారందరూ ఈ ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తూ ఒక వేళ ర్యాలీలో పాల్గొనలేక పోతే తమ ఇండ్ల వద్ద కూడా ఈ కార్యక్రమాన్ని పాటించవచ్చని, ఈ ఎర్త్ హవర్ ను పాటించడం వల్ల భూతాపన్ని తగ్గించిన వారిలో భాగస్వాములము అవుతమన్నారు . కార్యక్ర ˆమంలో నరసింహ చారీ, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతి నెలలో మూడవ శుక్రవారం జరిగే మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానంలో బాలాజీ భవన్ హిమాయత్ నగర్ నందు విశేషంగా నిర్వహించడమైనది. అర్చకులు నరసింహమూర్తి లక్ష్మీ అమ్మవారి సహస్రనామాలతో పూజా కార్యక్రమం జరిపించారు. దాదావు 350 మంది మహిళలు పాల్గొని అమ్మవారిని కుంకుమ చేత అర్చించడమైనది. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ఏఈఓ చతుర్వేదన సత్యనారాయన, ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్, పురాణ పండితులు చెంచులక్ష్మి, దేవాలయం టెంపుల్ ఇన్స్పెక్టర్ ప్రభు, ధర్మ ప్రచార మండలి సభ్యులు నిషిత తదితరులు పాల్గొన్నారు. పాల్గొనిన అందరికీ ప్రసాద విడుదలన, అదేవిధంగా అన్న ప్రసాద వితరణ చేసారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో గల సీనియర్ నాయకులు దుంభాల శ్రీనివాసరెడ్డి కుమారుడి పెళ్లి సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం సాయంత్రం వెంకటేశ్వర్ నగర్ లోని దుంబాల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి విచ్చేసిన శ్రీనివాస్ గౌడ్ నూతన దంపతులైన దుంబాల ప్రభాత్ రెడ్డి, మహిక దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయులు ఆర్కే దయాసాగర్, కాంట్రాక్టర్ గుట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ ముదిరాజ్



మల్కాజిగిరి-మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం పురస్కరించుకుని గురువారం సాయంత్రం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, ఆయనను కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మల్కాజిగిరిలో నిర్వహించిన ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలో ఆయన, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ల కార్పొరేటర్లు శ్రవణ్ , గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ జిల్లా కో-కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, సీనియర్ నాయ కులు బక్క నాగరాజు, ఉడుత నవీన్ తదితర నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి తినిపించారు

# ఆస్టర్ డీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు రూ.2.5 లక్షల మందుల పంపిణీ

## ● వయోవృద్ధుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి ● ఆస్టర్ డీఎం మార్కెటింగ్ విభాగాధిపతి రవికుమార్









హైదరాబాద్,మేజర్ న్యూస్: మన దేశంలో వృాఎద్ధుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, వారి ఆరోగ్యంపై దృాఎష్టిసారించి, వారి అవసరాలు తీర్చడం చాలా ముఖ్యమని ఆస్టర్ డీఎం హెల్త్కేర్ సంస్థ మార్కెటింగ్ విభాగాధిపతి రవికుమార్ అన్నారు. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి, ఆస్టర్ డీఎం ఫౌండేషన్ల ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని ఆర్కే ఫౌండేషన్ ఓల్డేజ్ హోంలోని వృాఎద్ధులకు రూ. 2.5 లక్షల విలువైన మందులు, సర్జికల్ పరికరాలను గురువారం అందజేశారు. సపోర్ట్ ఫర్ జేరియాట్రిక్ కేర్ కార్యక్రమంలో భాగంగా ఈ వితరణ చేశారు. శ్రీనివాస సమాజసేవ ఛారిటబుల్ ట్రస్టు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెంగల్రెడ్డి తెలిపారు. అండదండలు అంతగాలేని నిరుపేద వృాఎద్ధులకు ఇలాంటి సాయం ఎంతైనా అవసరమని,వారికి రోజువారీ ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య విషయాలను కూడా పట్టించుకోవాలని, ఇందుకు ఇలాంటి దాతృాఎత్వ కార్యక్రమాలు ఎంతగానో సహాపడతాయని ఆర్కే ఫౌండేషన్ ప్రతినిధులు కృాఎతజ్ఞత వ్యక్తం చేశారు.

# అరణ్య సంరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ, శిబిరం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ మరియు వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రముఖ జాతీయ పర్యావరణ వేత్త, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శిలాజ ఇంధనాల వినియోగం వాతావరణ కాలుష్యం వల్ల భూతాపం పెరిగిపోతుందని మరోవైపు అడవుల నరికివేత భూసారం తగ్గడం వంటివి అధికమవుతూ పరిస్థితి తీవ్రతను పెంచుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన గాలి, నీరు, ఔషధాలు, కలప ఉత్పత్తులు మనకు అడవుల నుంచే లభిస్తాయని అన్నారు. అడవుల సంరక్షణ కొరకు మార్చి 21న అంతర్జాతీయ అటవీ దినోత్సవం జరుపుకుంటామని వివరించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృాఎద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పండ్లు, కాయలు, విత్తనాలు మరియు అటవీ జంతువులతో సహా ఆహార భద్రతను అందించడంలో అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయని నొక్కి చెప్పారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. అటవీ నిర్మూలన కారణంగా మనం ప్రతి ఏటా 10 మిలియన్ హెక్టార్లను కోల్పోతున్నామని మరియు దాదావు 70 మిలియన్ హెక్టార్లను మంటల వల్ల ప్రభావితం చేస్తున్నామని ఉదాహరణలతో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ.. అడవులను పరిరక్షించుకొనడంలో యువకులు, విద్యార్థులు కీలకపాత్ర వహించి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ కె రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ అడవుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కడు ప్రతి ఒక్కరు పాటుపడి కాలుష్య రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రముఖ పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఊహ ముల్పూరు మాట్లాడుతూ.. అడవులు అడవుల వల్ల అడవులు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్టా ఉదయశ్రీ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేతపట్టి అడుగుల పరిరక్షణకై నినాదాలు ఇస్తూ అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ రా భారీ ర్యాలీని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిట్ వన్ టూ త్రీ ఫోర్ లు మన భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని ప్రోత్సహిద్దాం, ప్రకృాఎతిని కాపాడుకుందాం అంటూ ప్రతి ఒక్కరూ గ్రీన్ ఇండియా కోసం కృాఎషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ జి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి–ఆర్. కోటాజీ

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంద్వారా అర్హులైన ఏస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకోసం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని,ఉన్నత విద్యను అభ్యసించేందుకు హైదరాబాద్ జిల్లాకు చెందిన అర్హులైన విద్యార్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఏస్సీ కులాల అభివృద్ధి ఉప సంచాలకులు ఆర్. కోటాజీ ఓ ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్కోసం అర్హతగల విద్యార్థులు ఈనెల 20వ తేదినుంచి మే నెల19వ తేది వరకు తమ వెబ్సైడ్లో నమోదు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకునేందుకు మే,19 చివరి తేది అని ఆయన పేర్కొన్నారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ ప్రమాణాలు,కుటుంబం (విద్యార్థి ,తల్లిదండ్రుల) ఆదాయం 5లక్షల లోపు ఉండాలని, అన్ని మూలలనుంచి సంవత్సరానికి ఉండాలన్నారు. అర్హతగల దేశాల్లో యు.ఎస్.ఏ.,కెనడా, జర్మనీ,ఫ్రాన్స్,యు.కె.,సింగపూర్,జపాన్,దక్షిణ కొరియా,ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. స్కాలర్షిప్ గ్రాంటుకోస రూ. 20లక్షల వరకు లేదా అడ్మిషన్ లేటర్ ప్రకారం ఏది తక్కువైతే అది, వన్ –వే ఏకనామిక్ టిక్కెట్,వీసా ఛార్జీలు ఉంటాయని, ఈ పథకంలో ఒక కుటుంబంనుంచి ఒక్కరికి మాత్రమే అర్హులన్నారు. గ్రాడ్యుయేషన్లో 60శాతం ,జిఆర్ఈ/జిఎంఏటి,ఇంగ్లీషులో ప్రావీణ్యత పరీక్షలో అర్హత స్కోర్ ఉండాలని ఆయన చెప్పారు.

# త్వరలో న్యూవెంకటేశ్వరనగర్లో బాక్స్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తాం

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్:న్యూవెంకటేశ్వ ర నగర్ కాలనీలో బాక్స్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనాయని, త్వరలో ఈ పనులు ప్రారంభం అవుతాయని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు. శుక్రవారం ఆమె గౌతంనగర్ డివిజన్ పరిధిలోని న్యూ వెంక టేశ్వర నగర్ లో పాడైపోయిన పవర్ బోరుకు తన సొంత నిధులతో మరమ్మతులు చేయించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేర కు గౌతంనగర్ డివిజన్ లోని అన్ని కాలనీల లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడు తున్నట్లు చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు,కాలనీవాసులు పాల్గొన్నారు

# ఒబెసిటీ సమస్యపై పోరాటం

## ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా అవగాహన



హైదరాబాద్, మేజర్,న్యూస్: ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ బ్లూ హాస్పిటల్కు చెందిన ప్రముఖ బెరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణుమాధవ్ దేశగాని , ఒబెసిటీని కేవలం జీవనశైలికి సంబంధించిన సమస్యగా కాకుండా ఒక దీర్ఘకాలిక వైద్య స్థితిగా గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్నీ పురస్కరించుకొని, విస్తృాఎతమవుతున్న ఊబకాయ మహమ్మారిపై అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి చర్యలు చేపట్టడానికి ఒక గ్లోబల్ వేదికగా పనిచేస్తుంది. ఊబకాయం వల్ల షుగర్, హృాఎద్రోగ, కీళ్ల వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని డాక్టర్ వేణుమాధవ్ దేశగాని వివరించారు. ఒబెసిటీ ఒక సమగ్ర వ్యాధి: ఇది జన్యు, పర్యావరణ మరియు జీవనశైలికి సంబంధించిన అంశాల ప్రభావంతో ఏర్పడుతుంది. మెటాబాలిక్ డిజార్డర్స్, శరీర కదలికలలో తగ్గుదల , జీవిత కాలం మరియు జీవన ప్రమాణాల తగ్గుదల వంటి అనేక సమస్యలతో ఒబెసిటీ అనుసంధానమై ఉంది. ఆహారం మరియు వ్యాయామం ముఖ్యమైనదైనా, తీవ్రమైన ఒబెసిటీ ( 35 /ఒ) ఉన్న వ్యక్తులు సంప్రదాయ పద్ధతుల ద్వారా స్థిరమైన బరువు తగ్గుదల సాధించడంలో సవాళ్లను ఎదుర్కొంటారు. ఇలాంటి సందర్భాల్లో, బెరియాట్రిక్ సర్జరీ వంటి వైద్య పద్ధతులు వినూత్న పరిష్కారాలను అందిస్తాయి. డాక్టర్ దేశగాని వివరిస్తూ, బేరియాట్రిక్ సర్జరీ తీవ్రమైన ఒబెసిటీ కోసం శాస్త్రీయంగా నిరూపితమైన, సమర్థవంతమైన చికిత్స. ఇది గణనీయమైన బరువు తగ్గుదలకు దోహదపడి , ఒబెసిటీకి సంబంధించిన అనేక సమస్యల నుండి ఉపశమనం లేదా మెరుగుదలను కలిగిస్తుంది అన్నారు. ప్రాముఖ్యమైన సర్జరీ పద్ధతులు: స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ: కడుపు పరిమాణాన్ని తగ్గించడం ద్వారా,ఆకలి తగ్గి బరువు తగ్గేలా హార్మోనల్ మార్పులకు దోహదం చేస్తుంది. గ్యాస్ట్రిక్ బైపాస్: జీర్ణక్రమాన్ని మార్చి, క్యాలరీ శోషణను తగ్గిస్తుంది మరియు ఆకలి హార్మోన్లను నియంత్రిస్తుంది.

# సీఎంకు కృతజ్ఞతలు!–మేరీ మాదిగ



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఎస్సీవర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెల్పడంపై సీఎం రేవంత్రెడ్డికి మాదిగ సామాజిక వర్గం మహిళానేత మేరీ మాదిగ హర్షం వ్యక్తం చేసారు.ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ముందునుండి నేటివరకు తాము నిరంతరం పోరాటం చేసామని, నేటికి కల నిజమైందని మేరిమాదిగ తెలిపారు.రవీంద్రభారతి ప్రాంగణానికి పెద్ద ఎత్తున్న ఎంఆర్పీఎస్నేతలు తరలి వచ్చారు. అసెంబ్లీకి వెళ్ళిసీఎంను కలిసి సీఎంకు ఈమేరకు వారు కృతజ్ఞతలు తెల్పారు.సీఎం రేవంత్రెడ్డి ఎస్సీవర్గీకరణ చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

# హిమాయత్నగర్లో వీధి దీపాల సమస్యను తీర్చాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హిమాయత్నగర్ డివిజన్ అధ్యక్షులు కే. నర్సింగ్ ముదిరాజ్ గారి నాయకత్వంలో, డివిజన్లోని ముఖ్య నాయకులు వీధి దీపాల సమస్యపై జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఐఏఎస్ శివకుమార్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం డివిజన్లో తీవ్రంగా వేధిస్తున్న వీధిదీపాల సమస్యపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కే శ్రీధర్, నగర ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ ఏ నవీన్, జాయింట్ కన్వీనర్ నరహరి, జనరల్ సెక్రెటరీ సుధాకర్, డివిజన్ నాయకులు అభిషేక్ యాదవ్ లు పాల్గొని సమస్య తీవ్రతపై చర్చించారు. డివిజన్లో 65% వీధి దీపాలు గత మూడు నెలలుగా పనిచేయడం లేదని అన్నారు. ఇది ప్రజల భద్రతకు మరియు విద్యార్థుల రాత్ర ప్రయాణాలకు తీవ్ర సమస్యగా మారిందని ఆవేదన చెందారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్‌కు అజ్మీర రాందాస్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణా పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణా రాష్ట్ర పోలీస్ గృహ సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫౌండర్ అజ్మీరా రాందాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రలో రిటైర్డ్ అయిన 70 ఏళ్ల ఆర్.సి కుమార్ గవర్నమెంట్ అప్రూవల్ లేకుండా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో రూ.2.50 లక్షల జీతం తీసుకుంటూ గవర్నమెంట్ జీవోకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆర్.సి కుమార్ పై సమగ్ర విచారణ జరిపించి విధుల్లోంచి తొలగించలన్నారు. అలాగే పోలీస్ గృహ సంస్థలో 30 సం.లు పనిచేస్తున్న రెగ్యులర్ ఎంప్లాయ్ ని ఆర్.సీ కుమార్ పోస్టులో జనరల్ మేనేజర్ ప్రమోషన్ కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై కక్షగట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక డిప్యూటి ఈఈ ఎలక్ట్రికల్ పోస్ట్ సాంక్షన్ లేకుండా కూడా క్వాలిటీ కంట్రోల్ లోకి వేయడం జరిగిందన్నారు. ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెగ్యులర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడన్నారు. ఒక ఎస్టీ ఈఈ ని సూపరింటెండెంట్ ఇంజినీర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడని ఆరోపించారు.తను తప్పుడు డిపిసి అప్రూవ్ చేయించి తన వర్గమైన మహిళ డిఈఈ కి ఈమధ్యనే ప్రమోషన్ కల్పించాడన్నారు. హెడ్ ఆఫీస్లో పనిచేసే ఒక మహిళా ఎఓని డివిజన్ ట్రాన్స్ ఫర్ చేశాడని అన్నారు. ఇతని వర్గమైన మహిళా ఉద్యోగిని హెడ్ ఆఫీసులో ట్రాన్స్ ఫర్ చేయడం జరిగినదన్నారు. గవర్నమెంట్ జీవో ప్రకారం గౌరవ వేతనం రూ.50 వేలు లేదా రూ.35 వేలు ఇవ్వాలి, కానీ తన జీతం రూ.2.50 లక్షలకు పెంచుకున్నాడని ఆరోపించారు. రెండు సం.లు తెలంగాణా పోలీస్ గృహ సంస్థలో పనిచేసే విధంగా తన ఆర్డర్ తనే తీసుకున్నాడనీ పేర్కొన్నారు.

# కొండాపూర్‌లోని సుబ్బయ్య గారి హొటల్లో

# ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

## ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించకుండా హొటల్ నిర్వహణ






కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్లోని సుబ్బయ్యగారి హోటల్లో ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్స్ తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం కింద అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డట్టు అధికారులు గుర్తించారు. వంటగది చాలా అపరిశుభ్రంగా ఉందని, పాచెస్, విరిగిన ఫ్లోరింగ్, పరిశుభ్రమైన గోడలు, మూసుకుపోయిన, పొంగిపొర్లుతున్న డ్రెయిన్లు ఉన్నాయని తేలింది. ఆహార వ్యర్థాలను క్రమం తప్పకుండా తొలగించకపోవడం వల్ల అపరిశుభ్ర పరిస్థితులు తలెత్తాయి. హెడ్క్యాప్లు, గ్లోవ్స్ వంటి రక్షణ పరికరాలు లేకుండా ఫుడ్ హ్యాండ్లర్లు పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఎగ్జాస్ట్ నుండి నూనె కారుతున్నట్లు ఇన్స్పెక్టర్లు గుర్తించారు. స్టవ్లు, పాత్రలు భారీగా మురికిగా ఉన్నట్లు గుర్తించారు. కూరగాయలు సరిగ్గా నిల్వ చేయబడలేదు, ఇది పాడిబారడానికి, చెడిపోవడానికి దారితీసింది. సరైన నిర్వహణ లేకుండా స్టోర్ రూమ్ దయనీయ స్థితిలో ఉందని వారు తెలిపారు. నీటి విశ్లేషణ నివేదికలు, తెగులు నియంత్రణ రికార్డులు, ఆహార హ్యాండ్లర్ల వైద్య ఫిట్నెస్ సర్టిఫికెట్లు వంటి క్లిష్టమైన పత్రాలు కనిపించలేదు. అదనంగా, ఆహార భద్రతకు కీలకమైన కొలత అయిన టోటల్ పోలార్ కాంపౌండ్స్ () ఫార్మేషన్ కోసం ఉపయోగించిన నూనెను తనిఖీ చేయడంలో హోటల్ విఫలమైందన్నారు.

# బిజెపితో బిఆర్ఎస్ దోస్తీని ప్రజలు గమనిస్తున్నారు

## -టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఒక పథకం ప్రకారం బిఆర్ఎస్ పార్టీ బిజెపికి దగ్గరవుతోందని..ఆ రెండు పార్టీల దోస్తీని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.సూర్యాపేట సభలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడిన తీరును తప్పుబట్టారు.ఈ విషయమై ఆమె శుక్రవారం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సొమ్ముకు జవాబుదారీగా లేనివారు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఆ పార్టీ ఓటమిని చవి చూస్తోందని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత ఆ పార్టీ నేతలకు బుర్ర తిరిగిపోయిందేమోనని అనుమానాలు వ్యక్తం చేశారు.అందుకే తన స్థాయిని దిగజార్చుకొని కేటీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు.దిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి డబ్బు సంచులు మోస్తున్నారని ఆరోపించడానికి కేటీఆర్ సంస్కారాన్ని ప్రతిబింబిస్తోందన్నారు.బిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ పట్ల ఒకే రకమైన వ్యూహాన్ని అనుసరించడమే కాకుండా బిఆర్ఎస్ స్క్రిప్టునే బిజెపి నేతలు వల్లెవేయడం ఇరు పార్టీల స్నేహాన్ని ప్రతిబింబిస్తోందని అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాపాలనపై అవగాహనరాహిత్యంతో వ్యాఖ్యలు చేయొద్దని హితవు పలికారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రకటించారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శుక్రవారం రోజున తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, సికింద్రాబాద్ ఇంచార్జ్, కంటెస్టెడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యం : ఆచార్య వెలుదండ నిత్యానందరావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడమే తెలుగు విశ్వవిద్యాలయం యొక్క లక్ష్యమని ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి పరిపాలనా భవన ప్రాంగణంలో శుక్రవారం హైదరాబాద్ రంగస్థల కళల శాఖ ద్వితీయ సంవత్సరం ప్రాయోగిక పరీక్షలో భాగంగా రంగస్థల కళల శాఖ విద్యార్థులచే హే దమ్ ఆధునిక వీధి నాటిక ప్రదర్శించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఉపాధ్యక్షులు విచ్చేశారు. హే దమ్ నాటిక రచన ఎస్ఎం బాష, దర్శకత్వం డాక్టర్ ఆచార్య కోట్ల హనుమంతరావు, సంగీత సహకారం గంగాధర్, అనిల్. దర్శకత్వ పర్యవేక్షణ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజు కలిసి రూపొందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వెలిదండ నిత్యానంద రావు ఈ నాటికను ప్రశంసిస్తూ ఇందులో కళాకారులు బాగా చేశారని ఈ నాటిక ప్రధాన ఇతివృాఎత్తం నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలై, ఎలా తన జీవితాల్ని పతనం చేసుకుంటున్నారో చాలా చక్కగా తెలియచేసిందని హే దమ్ నాటికను ప్రశంసించారు. రచన దర్శకత్వం నిర్వహణ చాలా బాగుందని తెలియచేసారు. రిజిస్టార్ ఆచార్య కోట్ల హనుమాతరావు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ నాటిక ఇతివృాఎత్తం విద్యార్థులకు ప్రేరణ కావాలని, డ్రగ్స్ రహిత తెలంగాణా రాష్ట్రం అవ్వాలని అందుకు విద్యార్థులంతా ఈ నాటికను ప్రేరణగా తీసుకోని సమాజంలో తమ వంతు కృాఎషి చేస్తూ యువత ఈ మహమ్మారి వలలో పడకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కోట్ల హనుమంతరావు రిజిస్ట్రార్, డాక్టర్ బిహెచ్ పద్మప్రియ శాఖాధిపతి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం బోధన బోధనేతర సిబ్బంది, పరిపాలన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీల్లో నియామకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం-ఏ.ఓ.మేజర్ పి.సి.రాయ్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఇండియన్ ఆర్మీలో నియామకంకోసం ఔత్సాహిక అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషనఆప్లికేషన్ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ పి.సి. రాయ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీలవారిగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ,అగ్నివీర్ టెక్నికల్,అగ్నివీర్(క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ ),అగ్నివీర్ ట్రేడ్స్మెన్‌కు 10వ తరగతి పాస్,అగ్నివీర్ ట్రేడ్‌మెన్ (8వ తరగతి పాస్),ఉత్తీర్ణత కలిగి ఉండాలని,అభ్యర్థులు తమ అర్హత ఆధారంగా ఏదైనా రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఐ.టి.ఐ.,డిప్లొమా,ఎన్.సి.సి. అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని,13 భాషాల్లో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని అభ్యర్థులు,ఏప్రిల్,10వ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు వారి వారి ఈ-మెయిల్ ఐ.డి.ని పరిశీలించుకోవాలని,మెరిట్ ప్రకారంఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సలహాలు,సూచనలకోసం రిక్రూటింగ్ కార్యాలయం,సికింద్రాబాద్ ఫోన్ 040-27740205 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ప్రోటోకాల్ పాటించలేదని స్పీకర్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి ఫిర్యాదు



కాప్రా: (మేజర్ న్యూస్) : ఉప్పల్లోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఫిర్యాదు చేశారు. పిర్యాదు పై సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# నగర కార్పొరేటర్ల పాలనవల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదు

## – ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జి.హెచ్.ఎం.సి. కార్పొరేటర్లవల్ల నగరవాసులకు లాభంకన్న నష్టమే అధికంగా ఉందని,ప్రజలుసైతం కార్పొరేటర్ల,వారి అనుచరుల ప్రవర్తనపట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని,వచ్చే బల్దియా ఎన్నికల్లో నగరవాసులు ఇలాంటి వారిని ఏమాత్రం ఎన్నుకోవద్దని ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి కోరారు. గురువారం విజయనగర్ కాలనీలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ బల్దియా అధికారులు,ప్రజా ప్రతినిధులుకల్సి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసుకున్నారని,అభివృద్ధి పేరిట,ప్రజా ధనాన్ని నిండా కొల్లగొడుతున్నారని ఆమె విమర్శించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అంతా అస్తవ్యస్తంగా మారిందని, ఈ అధికార,సిబ్బంది,స్థానిక కార్పొరేటర్లుకల్సి దర్జాగా అక్రమ నిర్మాణదారులనుంచి భారీ మొత్తంలో లంచాలు దండుకుని,అక్రమ నిర్మాణాలను ప్రొత్సహిస్తుంటారన్నారు. ఏవరైతే వారికి లంచాలు ముట్టజెప్పకపోతే,వారి భవనాలను కూల్చేందుకు సిద్ధమవుతుంటారని,అయినా జి.హెచ్.ఎం.సి. కమీషనర్ ఈ విషయంలో పూర్తిగా ప్రేక్షక పాత్రను పోషించడంవల్లనే, నేడు టౌన్ ప్లానింగ్ విభాగం అంతా అవినీతిమయంగా మారిందని ఆమె ఘాటుగా విమర్శించారు. బల్దియా కమీషనర్‌కు నిజంగా అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యమే ఉంటే,భవన నిర్మాణాదారులకు తగిన స్వేచ్ఛ నిచ్చి,అధునీక భవన నిర్మాణాలకు అనుమతి ఏమాత్రం పెనుభావం లేకంండా అనుమతి ఇస్తే,ప్రతి ఒక్క భవనదారుడు నేరుగా ఆన్‌లైన్‌లో సింగిల్ విండో పద్ధతిలో ఆధునీక భవన నిర్మాణం అనుమతికోసం ముందుకు వస్తారని ఆమె వివరించారు. అలా కాకుండా టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బందియే ,భవన యాజమానులకు ప్రభుత్వానికి అంతా మొత్తం డబ్బులు ఏందుకు చెల్లిస్తారూ,తమకు కొంత మేరకు లంచంఇస్తే,తాము రెండు అంతస్థులవరకు అనుమతి ఇస్తాం, ఈ అనుమతిని చూపించి, నాలుగునుంచి ఐదు అంతస్తుల మేరకు అధునీక భవనాన్ని నిర్మించుకోవచ్చంటూ ఉచిత సలహాలు ఇవ్వడం బల్దియా యంత్రాంగానికే సిగ్గుచేటన్నారు. కేవలం 60లోపు గజాల స్థలంలోకూడ నాలుగు అంతస్థుల భవనాలను నిర్మించడంలో స్థానిక కార్పొరేటర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు దగ్గర ఉండి ప్రొత్సహిస్తుండడం ఎంతో సిగ్గుచేటని ఆమె విమర్శించారు. జి.హెచ్.ఎం.సి. పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే,అందుకు స్థానిక కార్పొరేటర్లు,టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బందియే ప్రధాన కారణంగా నిలుస్తున్నాయన్నారు. ఇంతకి బల్దియాకు విజిలెన్స్ విభాగం పనిచేస్తున్నట్లా.... లేకపోతే నిద్రాపోతున్నారా..... నగరంలో భవన నిర్మాణ పనుల్లో చోటుచేసుకుంటున్న అవకతవకలపై ఏమాత్రం దృష్టిని కేంద్రీకరించడలేదంటే,వీరికి విధి నిర్వహణపట్ల ఎంతమేరకు శ్రద్ధ ఉందో అర్థం అవుతుందని ఆమె ఏద్దేవా చేశారు. బల్దియా ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీచేసేవారు,కొంతమంది ఓటర్లకు డబ్బు,మద్యం,బస్తీ,ధార్మిక ప్యాకెజీలు ఇచ్చి, సుమారు రూ. 2నుంచి 5కోట్ల మేరకు డబ్బులు ఖర్చుచేసి, ఎన్నికల్లో గెలిచి, ఆ తర్వాత ఐదేళ్ళపాటు ప్రజలను పీడించడమేగాక, అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని కొల్లగొట్టడం,అందినంత దోచుకోవడంవంటి వాటికి పాల్పడుతున్నారని,ఈసారి జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఏవరైతే నీతి,నిజాయితీగా ప్రజలమధ్యే ఉంటూ, ఏలాంటి డబ్బులకు,లంచాలకు ఆశ పడ కుండా నిజాయితీగా ప్రజలకు సేవ అందించే అభ్యర్థులకే ఎన్నికల్లో తమ విలువైన ఓటును వేసి, ప్రజాస్వామ్యాన్ని,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఆమె నగర ఓటర్లను కోరారు. బల్దియా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తే, ఏడాదికి పన్నులు,అనుమతులద్వారా సుమారు 25వేల కోట్ల మేరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందని,బల్దియాకు నిధులకోసం రాష్ట్ర ప్రభుత్వంమీద ఆధారపడవల్సిన దుస్థితికూడ ఉండదని,బల్దియా యంత్రాంగం,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు అంతాకల్సి బల్దియా ఆదాయానికి తూట్లు పొడుస్తూ,అందినకాడికి డబ్బులను దండుకుని తమ జేబులు నింపుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

# సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన వితరణ, రైస్ బ్యాగ్ పంపిణీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎం బి ఆర్ కామేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సికింద్రా బాద్ ఆశ్రీత బోయ్స్ హోమ్ లో ఉంటున్న 40 మంది పిల్లలకు భోజన వితరణ గావించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడు తూ...ఈ సేవా కార్యక్రమానికి ఆర్థిక సహా యం చేసిన దాత బికె గూడా శ్రీయ మెడికల్ హాల్ కు చెందిన సిద్ధూ అని తెలిపారు. ఆయన బర్త్ డే సందర్భంగా, వారి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆశ్రీత బోయ్స్ హోమ్ లో ఉంటున్న బాలలకు భోజనాలు పెట్టామ న్నారు. దీంతో పాటుగా ఆశ్రమానికి 25 కిలోల రైస్ బ్యాగ్ కూడా అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాత సిద్ధూకు ఆయన కృఎతజ్ఞతలు తెలియ జేశా రు. ఈ కార్యక్రమంలో తమ వంతు సహకా రం అందించిన వెంకట్ రెడ్డి, శేఖర్ కి ధన్యవా దాలు తెలిపారు. సురభి వారధి ఫౌండేషన్
కు దాతలు అందచేసే విరాళాలను, పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలకు వినియోగిస్తా మన్నారు. అవసరం ఉన్న వారికి బట్టలు, మందులు, పుస్తకాలు, కిరాణా సామాగ్రి పంపిణీ చేస్తామని చెప్పారు. సహృఎదయు లైన దాతలు, స్నేహితులు, బంధువులు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహా యం



అందచేసి సురభి వారధి ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాల ని డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు కోరారు.

# విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడు

– హయత్ నగర్ శ్లోక స్కూల్లో ఘటన – తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన











హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కీచకుడిలా మారాడు. ఈ ఘటన హయత్ నగర్ పరిధిలోని ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న శ్లోక స్కూల్లో శుక్రవారం జరిగింది. ఉపాధ్యాయుడు చేస్తున్న దారుణాలను తల్లిదండ్రులకు తెలియడంతో వారు స్టూడెంట్స్, విద్యాసంఘాలతో కలిసి స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. స్టూడెంట్స్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిదవ తరగతికి ఇంగ్లీష్ చెప్పే ఉపాధ్యాయుడు పాషా తరగతి గదిలోని అమ్మాయిలపై చేతులు వేస్తూ, రుద్దుతూ అసభ్యంగా ప్రవర్తించేవాడు. మేల్ స్టూడెంట్స్ ఈ ఘటనను చూస్తే వారిని దృఎష్టిలో పెట్టుకొని, ఇతర సమయాల్లో దాడులకు పాల్పడేవాడు. ఇటీవల ఇలాంటి ఘటననే చోటు చేసుకోవడంతో బాధిత విద్యార్థినిలు తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో వారు స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కీచక ఉపాధ్యాయులు ఉండే స్కూళ్లకు మేము ఎవరిని నమ్మి పంపించాలని ప్రశ్నించారు. ఆందోళన తీవ్రతరం కావడంతో స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. ఇదే విషయమై చైర్మన్ ని వివరణ కోరగా వెంటనే సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తామని అన్నారు.

# ప్రజలకు ఉపయోగపడే పరిశోధనలు జరగాలి

▶▶ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య.బి.జగదీశ్వర్ రావు ▶▶ అంబేద్కర్ వర్సిటీలో సరిహద్దులు లేని సైన్స్,

▶▶ భవిష్యత్తు కోసం బహుళ విభాగ దృష్టి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యనుఅభ్యసించడం, నాణ్యమైన విద్య పొందడం చాలా కష్టమైనదిగా ఉందని, అదే పరిస్థితి భారత దేశంలో కూడా ఉందని, పేదలకు తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య, అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించినప్పుడే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బాగున్నట్లు అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య. బి.జగదీశ్వర్ రావు పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం , సైన్స్ విభాగం ఆద్వర్యంలో హద్దులు లేని సైన్స్: భవిష్యత్తు కోసం బహుళ విభాగ దృఎష్టి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ను శుక్రవారం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య.బి.జగదీశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంతర్జాతీయ పరిశోధన సహకారాన్ని సులభతరం చేయడం ద్వారా, వివిధ శాస్త్రీయ రంగాలలో విద్యార్థులు, నిపుణుల మధ్య విద్య, శిక్షణను విస్తరించడం ద్వారా బహుళ ప్రయోజనం పొందొచ్చని అభిప్రాయపడ్డారు. పరిశోధనలు సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, అప్పుడే సైన్స్ కి బహుళ ప్రజాదారణ దక్కుతుందని పేర్కొన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొంటు, వాటి పరిష్కారం కోసం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారని, ప్రజలకు ఉపయోగాపడ్డప్పుడే అటు సైన్స్ కి అయినా ఇటు పరిశోధనలకు అయినా సార్ధకత అని వివరించారు. రానున్న రోజుల్లో బహుళ విభాగాల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తులకు అధిక డిమాండ్ ఉంటుందిని, వివిధ రంగాలలో విమర్శనాత్మకంగా ఆలోచించే సామర్థ్యం, విభిన్న దృఎక్కోణాల నుండి సమస్యలను పరిష్కరించడం కీలకం అని ప్రొ. బీజే రావు వివరించారు.కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి– జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. ఆనంద్ కుమార్ పాండే మాట్లాడుతూ, కొండచరియలు విరిగిపడటం అనేది ఒక ప్రధాన సహజ ప్రమాదం అని, వీటి ప్రభావాన్ని సమర్థవంతంగా అధ్యయనం చేయడానికి, పర్యవేక్షించడానికి పరిశోధనలు అవసరమన్నారు. ప్రమాదానికి గల కారణం తెలిస్తే వాటి నివారణకు సూచనలు చేయడం చాలా సుళువుగా ఉంటుందని, దీంతో ప్రజల ప్రాణాలు, ఆస్తులు కూడా కాపాడడానికి అవకాశం ఉంటుందన్నారు. తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రజలు



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆదునిక పరిజ్ఞానం అందుబాట్లోకి రావడంతో ముందుగా ప్రమాదాలను పసిగడుతున్నా, వాటి నిరోదానికి ఇంకా పరిశోధనలు జరగాలన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ దేశంలోనే సైన్స్ విభాగంలో కోర్సులను అందించిన మొట్టమొదటి విశ్వవిద్యాలయం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనీ, సైన్స్ కోర్సులకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉందని వివరించారు. రానున్న రోజుల్లో డిగ్రీ స్థాయిలో మరిన్ని సైన్స్ కోర్సులను, బయో–కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్, ఇతర సైన్స్ కోర్సులను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్, సదస్సు డైరెక్టర్ ప్రొ. జి.పుష్పా చక్రపాణి సదస్సు నిర్వహణ ఆవశ్యకతను వివరించారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైన్స్ కోర్సులను మరింత విరివిగా పరిచయం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.యల్. విజయ క్రిష్ణా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో డా. కె. శ్రీదేవి, డా. ప్రమీలా కేతావత్, డా. ఎం. కిషోర్, డా. వై. కుమార్, డా. విజయ్, డా. రామకృఎష్ణ, డా. ఉష శ్రీ, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యాపక సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.